ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



రంగారెడ్డి

5 జిల్లా వార్తలు

శనివారం 26 అక్టోబరు 2024



ముమ్మరంగా వరి కోతలు

వానాకాలం సాగు చేసిన వరి పంట చేతి కొచ్చింది. యాచారం మండలం చిన్నతూండ్ల గ్రామంలో వర్షం భయంతో రైతులు పంట కోత పనులు ముమ్మరం చేశారు. కూలీలను నమ్ముకోకుండా హార్వెస్టర్ యంత్రాలను తెప్పించి వరి కోతలు ప్రారంభించారు. యంత్రాలకు గంటకు రూ.2,800 వెచ్చిస్తూ కోతలు చేపట్టి వెంటవెంటనే ధాన్యాన్ని చేల నుంచి తరలిస్తున్నారు. యాచారం మండలంలో 4,120 ఎకరాలలో వరి సాగు చేశారు.

యాచారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి)



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో సాధన, ఎంపీవో శ్రీలత

ఈ పంచాయతీ కార్యదర్శి

మాకొద్దు..

పైసలు ఇవ్వందే పని చేయడం లేదు

- కారోబార్ లింగంపై కూడా చర్యలు తీసుకోండి
- లిఖితపూర్వక ఫిర్యాదు చేసిన చౌదర్‌పల్లి గ్రామస్తులు
- 'ఆత్మహత్యా యత్నం ఘటన'పై డీఎల్‌పీవో విచారణ
- గున్‌గల్ సెక్రటరీకి చౌదర్‌పల్లి అదనపు బాధ్యతలు

7

క్షుద్రపూజల కలకలం

- కోమటికుంట పరిసరాల్లో తాంత్రిక పూజలు
- సామాజిక మాధ్యమాల్లో వీడియోలు వైరల్
- ఇటీవలే ఆ చెరువులో మునిగి విద్యార్థిని మృతి
- ఆందోళనలో సమీప హాస్టళ్ల విద్యార్థులు
- మైసమ్మగూడలో ఇదే హాట్ టాపిక్

7



అర్ధరాత్రి చెరువు అంచుల్లో జరుగుతున్న క్షుద్ర పూజలు

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ లోని కోమటికుంట చెరువు క్షుద్రపూజలకు అడ్డాగా మారింది. ఇటీవల ఆ చెరువులో మునిగి ఓ విద్యార్థిని మృతి చెందింది. ఆ ఘటన నుంచి తేరుకోక ముందే క్షుద్ర పూజలు కలకలం రేపు తున్నాయి. అర్ధరాత్రి సమయంలో చెరువు పరిస రాల్లో దొంగచాటుగా చేస్తున్న క్షుద్ర పూజల వీడియో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో మరింత కలకలం సృష్టిస్తోంది.

కొత్త ఏడాదిలోనే..

స్థానిక సంస్థల ఎన్నికలు

- కులగణన తర్వాతే ఎన్నికలపై నిర్ణయం?
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- బ్యాలెట్ ముద్రణకు త్వరలో టెండర్లు
- మేడ్చల్ జిల్లా పరిషత్‌పై సందేహాలు?
- మొత్తం 15,31,990 మంది ఓటర్లు
- నెలలుగా కొనసాగుతున్న ప్రత్యేక పాలన

పంచాయతీ ఎన్నికలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఉమ్మడి జిల్లాల్లో ఓటర్ల జాబితా సవరణ కూడా ఇప్పటికే పూర్తయ్యింది. అధికారులు ఆగమేఘాలపై పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ కొత్త ఏడాదిలోనే ఎన్నికలు జరిగేలా కనిపిస్తు న్నాయి. కులగణన డిసెంబర్ తర్వాతనే పూర్తయ్యే అవకాశాలు ఉండడంతో అప్పటి వరకు స్థానిక ఎన్నికలు జరిగే పరిస్థితి కనిపించడం లేదు.

ఉమ్మడి జిల్లా వివరాలు


మండలాలు	42
పంచాయతీలు	1,168
వార్డులు	10,198
పురుష ఓటర్లు	7,63,844
మహిళా ఓటర్లు	7,67,093
ఇతరులు	50

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

గత జనవరి చివరి నాటికే పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువు తీరాల్సి ఉంది. లోక్‌సభ ఎన్నికల కారణంగా ఎన్నికలు వాయిదా వేసి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన తీసుకువచ్చారు. కానీ, అప్పటి నుంచి స్థానిక ఎన్నికల నిర్వహణ ఏదో కారణంతో వాయిదా పడుతూ వస్తున్నాయి. కాగా, ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేస్తున్నారు. పాత బ్యాలెట్ బాక్సులకు మరమ్మతులు చేసి అవసరమైన చోట కొత్తవాటిని సిద్ధం చేస్తున్నారు. బ్యాలెట్ ముద్రణకు ఈ వారం పది రోజుల్లో టెండర్లు కూడా పిలవనున్నారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటికి అనుగుణంగా బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేస్తున్నారు. అయితే కులగణన పూర్తయిన తర్వాతే అంటే.. కొత్త ఏడాది జనవరి

మిగతా 7వ పేజీలో...





మొక్కలెలా పెరుగుతాయి?

- షాద్‌నగర్‌లోని రోడ్డు డివైడర్‌లో
- ఎర్రమట్టికి బదులు రాళ్ల రప్పలు, వ్యర్థాలు
- వాటిలోనే మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు
- పట్టించుకోని అధికారులు



8

వైద్య వృత్తి పవిత్రమైనది

- డాక్టర్లు నిస్వార్థంగా సేవలందించాలి
- విద్యార్థులు కలలను నిజం చేసుకోవాలి
- వైద్య, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి



7

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- గ్రామాల్లో మురుగు నిల్వ ఉండొద్దు
- దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి
- నాటిన మొక్కలను సంరక్షించాలి
- జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌మోహన్



8

జిల్లాలో నేడు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మహేశ్వరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేయడానికి శనివారం మహేశ్వరానికి ఎమ్మెల్యే సబితారెడ్డి రానున్నట్లు తహసీల్దారు సైదులు తెలిపారు. అధికారులు, లబ్ధిదారులు మండల పరిషత్ కార్యాలయానికి సకాలంలో హాజరుకావాలన్నారు.

ఎన్నిక

ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా అరుణ



ఇబ్రహీంపట్నం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా మస్కు అరుణ ఎన్నికయ్యారు. భద్రాద్రి - కొత్తగూడెంలో ఈ నెల 21 నుంచి మూడు రోజులపాటు జరిగిన ఐద్వా రాష్ట్ర మహాసభల్లో ఆమెకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రూ.2500 పింఛన్ ఇస్తామనే హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. అంతేకాకుండా భూమిలేని మహిళలకు ఇస్తామన్న 2వేల రూపాయల ఊసే లేదని, సబ్సిడీ గ్యాస్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని విమర్శించారు. పేదలకు స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకం కింద ఆర్థిక సాయం అందించాలని ఆమె డిమాండ్ చేశారు. చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల సరుకులను సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

కంది సాగు ఆశాజనకం

- పూత, కాత దశలో పంట
- చేవెళ్ల డివిజన్ పరిధిలో
- 70,761 ఎకరాల్లో సాగు
- క్వింటాల్‌కు రూ.1,250
- మద్దతు ధర పెంచిన
- రాష్ట్ర ప్రభుత్వం
- రైతులను భయపెడు
- తున్న పురుగు ఉధృతి
- పట్టించుకోని వ్యవసాయ
- శాఖ అధికారులు

చేవెళ్ల, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి) : చేవెళ్ల డివిజన్ పరిధిలో రైతులు కంది పంటను అధికంగా సాగు చేశారు. ఈ ఏడాది కురిసిన వానలను తట్టుకొని పంట ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం పూత, కాత దశలో ఉంది. చేవెళ్ల మండలంలో 6087 ఎకరాలు, షాబాద్ మండలంలో 4956, శంకర్‌పల్లిలో 6019, మొయినాబాద్‌లో

మిగతా 8వ పేజీలో...



చేవెళ్లలో కంది పంట

సామాజిక తనిఖీలతో పనుల్లో నాణ్యత

» డీఆర్‌డీవో పీడీ శ్రీలత



మాట్లాడుతున్న డీఆర్‌డీవో పీడీ శ్రీలత

కేశంపేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): సామాజిక తనిఖీల ద్వారా ఉపాధి పనులు సమర్థవంతంగా జరుగుతాయని డీఆర్‌డీవో పీడీ శ్రీలత వివరించారు. కేశంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులపై ప్రజావేదిక, బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు 1,47,62,978 రూపాయలతో చేపట్టిన ఉపాధి పనులకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ ఉపాధి పనులు నిబంధనల మేరకు చేయాలని సూచించారు. వీటికి సంబంధించిన బిల్లుల చెల్లింపు, కూలీల వేతనంలో వ్యత్యాసం ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ సునీత, సీనియర్ క్వాలిటీ ఆఫీసర్ భానుశంకర్, జూనియర్ క్వాలిటీ ఆఫీసర్ సునీత, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ కొండలయ్య, ఏపీడీ గౌతమ్, స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాఘవులు, ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి, ఎంపీవో కిష్టయ్య, టీఏ అజీజ్, నీలకంఠబాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

7న జిల్లాకు బీసీ కమిషన్ బృందం

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): బీసీ కమిషన్ బృందం నవంబర్ 7న జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ శశాంక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ బృందం వస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



ఆమనగల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

ఆమనగల్లు, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరుతూ శుక్రవారం ఆమనగల్లు మున్సిపల్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. పని గంటలు తగ్గించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం సీడీఎంఏ కార్యాలయం ఎదుట తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కార్మికులు తరలివెళ్లారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు వగ్గు రవి, హంసమ్మ, యాదమ్మ, సురేశ్, శ్రీను, సుగుణమ్మ, విజయ్, గోపాల్, పట్టాభి, నర్సింహ్మ, ప్రశాంత్ పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి



తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం తహసీల్దారు కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరేళ్లుగా రూ.8,243 కోట్లు బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకుండా విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తీరుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు మస్కు చరణ్, వంశీ, శ్రీకాంత్, లక్ష్మణ్, రాకేష్ ఉన్నారు.

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
ఎ.ఎం.బి - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినీటౌన్ - మియాపూర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ప్రైమాల్ - సనత్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్టీన్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
ప్రిజ్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE

దీపావళి శుభాకాంక్షలతో
ఈనెల 31న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE

నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.45,6.00,9.30
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SUPER HIT నేడే చూడండి



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	11.00am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	10.35am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	11.15am
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	11.20pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	2.05pm
ASIAN ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	10.45am
JP జె.పి.సినిమాస్ - చందానగర్	1.30pm

PVR ఎస్2 - వరంగల్ | శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | తిరుమల - మహబూబ్‌నగర్

NTR CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 | భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.15,6.15 | అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,6.15

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.55am	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.55am	సినిమాస్ - బాలానగర్ 11.10am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40am	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.15pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.45pm	శ్రీదేవి మాల్ - హన్మకొండ 10.40am

NTR CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00	శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.00,6.15
ఇంద్ర నాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,6.15	తారకరామ - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00	వెంకటేశ్వర 70ఎంఎం - తూప్రాన్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.15,9.15	11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



2డి తెలుగు వర్షన్

గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30 | విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00 | ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

జిపిఆర్ - కూకట్‌పల్లి 11.00,4.45,7.45,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.00am

3డి హిందీ వర్షన్

రామకృష్ణ 35ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15 | తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,5.20	మంజీరామాల్ - కూకట్‌పల్లి 5.55pm
ఎం.పి మాల్ - కాచిగూడ 10.10,4.05,10.00	సుధా థియేటర్ - శాలిబండ
నెక్లెస్ సత్య - కవాడిగూడ 4.20pm	12.30,1.10,3.00,3.40,5.30,
మంత్రామాల్ - అత్తాపూర్	6.10,8.00,8.40,10.30,11.10
1.00,2.30,6.00,7.30,8.30,11.00,11.10	మూవీమ్యాక్స్ - మౌలాలి 3.45pm

2డి హిందీ వర్షన్

స్వప్న 70 - కాటెదాన్ 11.15,2.15,6.00,9.00
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00pm

3డి ఇంగ్లీష్ వర్షన్

వెంకటరమణ పద్మావతి 70 - కాచిగూడ 11.15,6.15,9.15
శ్రీసాయిరాం 70 ఎ/సి - మల్కాజ్‌గిరి 6.30,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.15,1.35,4.00,6.25,8.50,11.15 | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,11.15,2.50,4.25,7.55,8.25,10.40,11.00 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.00,2.30,7.30,10.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,12.45,3.10,4.55,5.35,8.00,10.00,10.25 | ఎం.పి మాల్ - కాచిగూడ | సినిమాస్ - బాలానగర్ 5.00,7.30,10.00

SONY PICTURES RELEASE THRU NVR CINEMA 9966963111

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15am
మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 2.05pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55pm	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.10pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.20pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.15pm	సినిమాస్ - చందానగర్ 10.20pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.10pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.20pm

PVR ఎస్2 - వరంగల్ | గీతా - నిజామాబాద్ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల 70 - గజ్వేల్
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | మీరజ్ సినిమాస్
శ్రీనివాస - కరీంనగర్ | GHR కాంప్లెక్స్ - కోదాడ | PVN 70 - నల్గొండ | - రాయచూర్

MG MOVIES 9989522999



మలయాళం వర్షన్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45pm	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.45,10.40
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.20pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.10pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.20pm	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 8.00pm
PVR ప్రిస్టీన్ మాల్ - గచ్చిబౌలి 10.45pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 7.15pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.50pm	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 7.50,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.45pm	



శాంతి 70 - నారాయణగూడ 6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.20
తారకరామ ఎ/సి - ఇసిఐఎల్ 2.00,9.00	సెన్సేషన్ సప్తస్వర - ఖైరతాబాద్ 11.30,6.15
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 - కాటెదాన్ 11.15,6.00
మహాలక్ష్మి 70 - కొత్తపేట 2.30,9.45	ముకుంద్ 70 - మేడ్చల్ 2.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.50,7.50,10.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.00,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 12.40,7.20	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.35,7.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35,10.45
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.30,11.00	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25,7.30
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.25,1.30,10.45
PVR గలేరియా - పంజాగుట్ట 4.05pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,10.35
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.10pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00pm	సినిమాస్ - బాలానగర్ 10.10pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.45pm	సినిమాస్ - చందానగర్ 10.10pm
PVR ప్రిస్టీన్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm	సినీటౌన్ - మియాపూర్ 4.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.00pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10pm
PVR ప్రిజ్మ్ మాల్ - గచ్చిబౌలి 4.30pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,4.20
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 3.55pm	మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.15,10.15
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.10,7.10	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.30,3.40	ప్రైమాల్ - సనత్‌నగర్ 4.00pm

GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 3వ వారం



విజయవంతమైన 3వ వారం



భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 2.30,9.30	SVC శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.20,6.20	లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,9.45	టివోలి - సికింద్రాబాద్ 10.15,4.30,10.50
తారకరామ కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.15pm
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 10.30,4.40	షా షహెన్‌షా - చింతల్ 9.45pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.25pm	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.20,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 1.35,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.10,10.35	ఎం.పి మాల్ - కాచిగూడ 5.00pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 12.30,10.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.35
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	నెక్లెస్ సత్య - కవాడిగూడ 12.00,9.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.20pm
11.45,4.35,10.55	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 3.30,10.20	సినిమాస్ - బాలానగర్ 4.00pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.05pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.00pm	సినిమాస్ - చందానగర్ 2.20pm
గలేరియా - పంజాగుట్ట 11.05,7.40	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.45pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,4.15
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.55pm	మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm	మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.00,7.00
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.55pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,8.05	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 11.00,7.30
పివిఆర్ - ముసారాంబాగ్ 2.00pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.15,10.15	ప్రైమాల్ - సనత్‌నగర్ 7.15pm

విజయవంతమైన 5వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.15,9.45
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00
SVC ఈశ్వర్ 70ఎంఎం ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.30,7.55,10.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.20,6.40 హిందీ: 3.00,10.20	ఏషియన్ రాధిక - కాప్రా 1.20pm
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,3.55,7.10,10.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,3.00,6.40,10.20	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.20pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30,11.00	నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20,6.40,10.20 హిందీ: 3.00pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,7.35,11.00 4DX: 1.50pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.20,3.00,6.40,10.20	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 6.40pm
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.10pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,7.20	సినిమాస్ - బాలానగర్ 7.00pm
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 3.45,10.20		సినిమాస్ - చందానగర్ 6.40pm
గలేరియా - పంజాగుట్ట 12.40,7.25,11.00		సినీటౌన్ - మియాపూర్ 4.40pm
		రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.50pm
		జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.15,10.30

కులగణనలో బీసీ-ఈ కేటగిరీని పరిగణనలోకి తీసుకోవాలి

బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేశ్



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న పల్నాటి నరేశ్

మహేశ్వరం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సమగ్ర కులగణనలో బీసీ-ఈ కేటగిరీ జనాభాను కూడా పరిగణనలోకి తీసుకొని లెక్కించాలని రాష్ట్ర బీసీ, ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక అధ్యక్షుడు పల్నాటి నరేశ్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో బీసీ జనాభా అధికంగా ఉందని అందులో బీసీ-ఈ కేటగిరీలోకి వచ్చే షేకులు, అచ్చుకుండ్ల, అత్తరుసాయబులు, దోబీ, గారడీ, గోసంగి, గుద్ది, ఎలుగు, నాయి, అబ్బీలుతురకకాషా, ఫకీర్, వంటి వారు ఉన్నారని వీరందరి జనాభాను కూడా తప్పకుండా లెక్కించాలన్నారు.

వైద్య వృత్తి పవిత్రమైనది

ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి



విద్యార్థినికి చెక్కును అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, అక్టోబరు 25: పేదలకు బాధ్యతగా, నిస్వార్థంగా వైద్యాన్ని అందించి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. ప్రపంచానికి వైద్యం, విద్యను అందించిన ఘనత భారతదేశానిదే అని చెప్పారు. ధన్వంతరి లాంటి ఎంతో మంది ప్రాచీన వైద్యులు ప్రపంచానికి అనేక వైద్య రహస్యాలను తెలిపారన్నారు. ఉన్నతమైన డాక్టర్లుగా ఎదిగి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆయన వైద్య విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం వైద్య విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో వైద్యవిద్యాలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహకం అందించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ సత్యనారాయణ, వైద్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

గ్రూప్-1 పరీక్ష ఐదో రోజూ ప్రశాంతం



మొయినాబాద్‌లోని విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో తహసీల్దార్ గౌతమ్ కుమార్

మొయినాబాద్ రూరల్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మొయినాబాద్ మండలంలలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గ్రూప్-1 పరీక్ష శుక్రవారం ఐదో రోజూ ప్రశాంతంగా జరిగినట్లు తహసీల్దార్ గౌతమ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో 984 మంది అభ్యర్థులకు గాను 579మంది, జోగిన్‌పల్లి భాస్కర ఇంజనీరింగ్ కళాశాలలో 816 మందికిగాను 445, కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో (రెండు కేంద్రాల్లో) 1200 మందికి గాను 706 మంది పరీక్ష రాసినట్లు తహసీల్దార్ తెలిపారు.

మత్స్యకారులకు అండగా ఉందాం

రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్



రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్‌ను కలిసిన మహేందర్ ముదిరాజ్ తదితరులు

మొయినాబాద్ రూరల్, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): వృత్తిరీత్యా ప్రాణాలు కోల్పోతున్న మత్స్యకారులను బాధ్యతగా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, మృతుల కుటుంబ సభ్యులకు కార్పొరేషన్ అండగా ఉంటుందని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్ తెలిపారు. మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మెట్టు బాలయ్య చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మత్స్యకార విభాగం చైర్మన్ మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని సాయికుమార్‌ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా కృషి చేస్తోందని చెప్పారు. శ్రీరాంనగర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్నం రాంరెడ్డి, నాయకులు యాదగిరి, విజయ్ కుమార్ రెడ్డి, మురళీ తదితరులు ఉన్నారు.

WANTED

★ మోక్షజ్ఞ కన్సల్టెన్సీ, హైదరాబాద్ సిటీలోని ప్రముఖ హాస్పిటల్‌లో డాక్టర్స్ : UG & PG, రేడియాలజీ, జనరల్ మెడిసిన్, సెక్యూరిటీ, స్టాఫ్ నర్స్, GNM, B.Sc, మార్కెటింగ్ మేనేజర్స్, టెలికాలర్స్, హౌస్ కీపర్స్ కావలెను. సంప్ర॥ 8019343834.

AJG-203522

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

క్షుద్రపూజల కలకలం

- కోమటికుంట పరిసరాల్లో తాంత్రికపూజలు
- సామాజిక మాధ్యమాల్లో వీడియోలు వైరల్
- ఇటీవలే ఆ చెరువులో మునిగి విద్యార్థిని మృతి
- ఆందోళనలో సమీప హాస్టళ్ల విద్యార్థులు
- మైసమ్మగూడలో ఇదే హాట్ టాపిక్

మేడ్చల్ టౌన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): మైసమ్మగూడ ప్రాంతమంతా విద్యాసంస్థలకు అడ్డా.. దాంతో నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు ఆ చుట్టుపక్కల కనిపిస్తుంటారు. అర్ధరాత్రి వేళ కోమటికుంట చెరువు పరిసరాల్లో క్షుద్ర పూజలు చేస్తున్నట్లు అక్కడి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు పరిసర ప్రాంతమంతా నిర్మానుష్యంగా ఉంటుంది. దాంతో అటువైపు పగటి పూట వెళ్లడానికి కూడా విద్యార్థులు జంకుతుంటారు. అలాంటి చెరువు అంచుల్లో అఘోరీలతో క్షుద్ర పూజలు చేయిస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు చెరువు వద్ద మంట పెట్టి మంత్రాలు చదువుతూ, వింత వింత చప్పుళ్లు చేస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. ఆ పూజల సమయంలో వీడియోలను తీసి వైరల్ చేశారు. ప్రస్తుతం మైసమ్మగూడ కళాశాలల్లో చదివే విద్యార్థుల్లో కోమటికుంట వద్ద జరుగుతున్న క్షుద్ర పూజల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది.

గంజాయిరాయుళ్ల అడ్డా

నిర్మానుశ్యంగా ఉండే కోమటికుంట పరిసరాల్లోకి మందుబాబులు, గంజాయి రాయుళ్లు ఎక్కువగా వెళ్తుంటారని స్థానిక విద్యార్థులు చెబుతున్నారు. అటు వైపు వెళ్తే దమ్ము కొట్టడానికో.. లేక మందు తాగడానికేనని ఇక్కడ విద్యార్థులు భావించటం పరిపాటి. కాగా, చీకటి పడితే మాత్రం చెరవు పరిసరాల్లోకి వెళ్లేందుకు ఎవరూ ఇష్టపడని పరిస్థితి.

భయాందోళనలో హాస్టల్ విద్యార్థులు

క్షుద్రపూజలు జరుగుతున్నాయనే ప్రచారంతో మైసమ్మగూడ ప్రాంతంలోని ఈ చెరువుకు సమీపంలో ఉన్న ప్రైవేట్ హాస్టళ్లలో విద్యార్థులు ఆ ప్రాంతంలో ఉండటానికి జంకుతున్నారు. రెండు మూడు రోజులకోసారి క్షుద్ర పూజలు జరగడం పరిపాటిగా మారిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దానికి తోడు ఇటీవల ఆ చెరువులో మునిగి విద్యార్థిని మృతి చెందటంతో మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అటు వైపు ఉన్న హాస్టళ్లను ఖాళీ చేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయం పట్ల పోలీసులు, స్థానిక విద్యా సంస్థలు స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



ఇటీవల చెరువులో నీట మునిగిన విద్యార్థిని మృతదేహం





షాద్‌నగర్ ఏఎంసీ ఖరారు!

చైర్‌పర్సన్‌గా సులోచన, వైస్ చైర్మన్‌గా బాబర్‌ఖాన్

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసీ) పాలక వర్గాన్ని ఖరారు చేస్తూ ఎమ్మెల్యే శంకర్ అధికారిక ప్రకటన కోసం ప్రభుత్వానికి పంపించారు. విశ్వసనీయ సమాచారం మేరకు జనరల్ మహిళా కేటగిరీకి కేటాయించిన చైర్‌పర్సన్‌గా కొందుర్గు మండల అధ్యక్షుడు ఏరెడ్డి కృష్ణారెడ్డి సతీమణి సులోచనను, వైస్ చైర్మన్‌గా ఫరూఖ్‌నగర్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ అలీఖాన్(బాబర్)ను ఎంపిక చేసినట్లు తెలిసింది. విదేశాలకు వెళ్లిన మంత్రి తుమ్మల వచ్చిన తరువాత అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

మాకొద్దీ పంచాయతీ కార్యదర్శి

- పైసలు ఇవ్వనిదే పని చేయడం లేదు
- కారోబార్ లింగంపై కూడా చర్యలు తీసుకోండి
- లిఖిత పూర్వక ఫిర్యాదు చేసిన చౌదర్‌పల్లి గ్రామస్తులు
- 'ఆత్మహత్యాయత్నం ఘటన'పై డీఎల్‌పీవో, ఎంపీవో విచారణ
- గున్‌గల్ సెక్రటరీకి చౌదర్‌పల్లి అదనపు బాధ్యతలు



అధికారులతో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న

యాచారం, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శి జ్యోత్స్న, కారోబార్ లింగంలను తక్షణమే తొలగించాలని లిఖిత పూర్వకంగా చౌదర్‌పలి గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇంటి రిజిస్ట్రేషన్ (ఆస్తి విలువ తెలిపే) పత్రం ఇవ్వకపోవడంతో గురువారం ముక్కెర మధుసూదన్ అనే వ్యక్తి పురుగుల మందు తాగిన ఘటనపై శుక్రవారం డీఎల్‌పీవో సాధన, ఎంపీవో శ్రీలత గ్రామస్తుల సమక్షంలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులతో పాటు పంచాయతీ కార్యదర్శితో విడివిడిగా మాట్లాడి వివరాలు తీసుకున్నారు.

డబ్బులు తీసుకొని కూడా పని చేయలేదు

కార్యదర్శి జ్యోత్స్న నిర్లక్షంతో తమ బిడ్డ పురుగుల మందు తాగారని అతడికి ఏం జరిగినా ఆమె బాధ్యత వహించాలని బాధితుడి కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఏ పని చేయాలన్నా ఆమె డబ్బులు డిమాండ్ చేస్తారని గ్రామస్తులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన వద్ద రూ.3,500 తీసుకుందని, అయినా పని చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటుందని గోదాసు రాములు అనే వ్యక్తి అధికారులకు వివరించారు. కాగా, అతని వద్ద కేవలం రూ.2,100 మాత్రమే తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి అధికారులకు వివరించారు. ఇలా చాలా మంది గ్రామస్తులు ఆమెపై పలు ఆరోపణలు చేశారు.

కలెక్టర్‌కు నివేదిస్తాం

విచారణ అనంతరం డీఎల్‌పీవో సాధన విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్తులు డబ్బులు ఎవరికి ఇవ్వరాదని, డబ్బులు తీసుకుంటే తక్షణమే అందుకు తగిన రశీదు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయ రికార్డులు కూడా తనిఖీ చేశాను. విచారణ నివేదికను కలెక్టర్‌కు నివేదిస్తానని తదుపరి చర్యలు కలెక్టర్ తీసుకుంటారని వెల్లడించారు. కాగా, గున్‌గల్ పంచాయతీ కార్యదర్శి శోభారాణికి చౌదర్‌పల్లి అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఎంపీడీవో నరేందర్‌రెడ్డి తెలిపారు. విచారణ అనంతరం డీఎల్‌పీవో సాధన, ఎంపీవో శ్రీలత బాధితుడు మధుసూదన్ ఇంటి కొలతలు తీసుకున్నారు. విచారణ సమయంలో యాచారం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నిలిచిన ధాన్యం క్రయవిక్రయాలు

ఐదు రోజులుగా ఈ-నామ్ సర్వర్‌లో సమస్య

ఓపెన వేలం పద్ధతిలో కొనుగోళ్లు ● నష్టపోతున్నామన్న రైతులు



వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

తాండూరు,అక్టోబర్ 25 (ఆంధ్రజ్యోతి): జాతీయ వ్యవసాయ మార్కెట్ ఈ-నామ్ సర్వర్‌లో సమస్యతో ఆన్‌లైన్‌లో వ్యవసాయ పంటల క్రయవిక్రయాలు నిలిచి పోయాయి. దీంతో తాండూరు వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు పాత పద్ధతిలో ఓపెన్ ఆక్షన్(వేలం) ద్వారా వ్యాపారం నిర్వహించేలా మార్కెటింగ్ శాఖ ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం తాండూరు మార్కెట్‌లో మినుములు, పెసర్లు, సోయబీన్ క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. వ్యాపారులంతా ఒకచోటకు చేరి వేలం పద్ధతిలో పంటలను కొనుగోలు చేస్తున్నారు. ఈ పద్ధతి వల్ల రైతులకు అనుకున్న ధర లభించడం లేదని వాపోతున్నారు. అదే ఆన్‌లైన్‌లో ఈ నామ్ పద్ధతిన క్రయ విక్రయాలు జరిగితే వ్యాపారులు వేరువేరుగా ఆన్‌లైన్‌లో ధరలను కోడ్ చేసి కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. దీని వల్ల రైతులకు లబ్ధి చేకూరుతుంది. తాండూరు మార్కెట్‌లో మినుముల ధర రూ. 5వేల నుంచి రూ.8,430, పెసర్లు రూ. 6,507 నుంచి రూ.7,600 సోయబిన్ రూ.4,131 - రూ. 4300 వరకు ధర పలుకుతోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పండించిన పంటల దిగుబడి తగ్గిందని రైతులు వాపోతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఎడాది ధరలో కూడా భారీ వ్యత్యాసం ఉంది. గరిష్టంగా ధర గతే డాది రూ. 10వేల పైచిలుకు ఉండగా ఈ ఏడాది ఏ పంటకు అయిన రూ. 8 వేల లోపు ఉందని రైతులు వాపోతున్నారు. అయితే ఈ నామ్ సర్వర్ ప్రాబ్లం తాత్కాలికమని అప్పటి వరకు ఓపెన్ మార్కెట్ ధర క్రయ విక్రయాలు జరుగుతాయని సర్వర్ సమస్య తీరగానే తిరిగి ఈ నామ్ పద్ధతిని క్రయ విక్రయాలు జరుగుతాయని మార్కెట్ అధికారులు తెలిపారు.

రిజర్వేషన్లపై అభ్యర్థనలు చేసుకోవచ్చు

జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారిణి ఇందిర

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబర్ 25(ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి గల పార్టీలు, ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపనలను స్వీకరించడానికి నిర్ణయించినట్ల జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఆర్. ఇందిర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబర్ 13 వరకు అన్ని పని దినాలలో కార్యాలయాల వేళల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బీసీ కమిషన్ కార్యాలయం, ఖైరతాబాద్‌లో దాఖలు చేయాలన్నారు. తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుల బృందం నవంబర్ 7న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణ నిర్వహిస్తుందన్నారు. ఇందులో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీసీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం పాల్గొంటుందన్నారు. అభ్యర్థులు మెటీరియల్‌తో పాటు సాక్ష్యాలను వారి సంబంధిత కేసులను పేర్కొంటూ స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనవచ్చునని ఆమె వివరించారు. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చునన్నారు.

పోలీస్ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉందాం: ఎస్పీ

వికారాబాద్, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): పోలీస్ అమరవీరుల కుటుంబసభ్యులకు మనం అందరం అండగా ఉందామని ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్‌ర్యాలీ, 3కే రన్ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని డీటీసీలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారిని గౌరవించుకుందామన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, మురళీధర్ , డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్‌డీఎస్పీ వీరేశ్, సీఐలు, ఎస్ఐలు, వాకర్ అసోసియేషన్ సభ్యులు తన్వర్‌అలీ, హఫీజ్ పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశం మాట్లాడుతున్న జేఏసీ అధ్యక్షుడు మల్లేశం

ప్రభుత్వం ఆర్‌ఎంపీలను గుర్తించాలి

రాష్ట్ర ఆర్‌ఎంపీల జేఏసీ అధ్యక్షుడు మల్లేశం

శామీర్‌పేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌ఎంపీలపై పైశాచిక దాడులకు పాల్పడుతూ రైడింగ్‌లు చేయిస్తుందని రాష్ట్ర ఆర్‌ఎంపీల జేఏసీ అధ్యక్షుడు మల్లేశం ఆరోపించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం, అలియాబాద్ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్లో రాష్ట్రస్థాయి ఆర్‌ఎంపీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపీలను గుర్తించి వారికి ప్రభుత్వం ధ్రువీకరణ పత్రాలు అందించాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 50 వేల మంది ఆర్‌ఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక సీఎం కేసీఆర్‌కు పలుమార్లు వినతులు చేసిన ఆయన సర్టిఫికెట్‌లు ఇవ్వలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్‌ఎంపీలపై దాడులు చేపడుతుందని, రైడింగ్‌ల పేరిట కేసులు నమోదు చేసి జైళ్లో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యల వలన ఆర్‌ఎంపీల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న పల్లె దవాఖాన, బస్తీ దవాఖానాల్లో డాక్టర్లుగా ఆర్‌ఎంపీలను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మా డిమాండ్లను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీడబ్ల్యూఏ ప్రెసిడెంట్ ఎండీ హుస్సెన్, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్‌ఎంపీలు పాల్గొన్నారు.



ఆర్డర్ కాపీలను అందుకున్న అభ్యర్థులు

కేజీబీవీల్లో ముగిసిన భర్తీ ప్రక్రియ

రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న కాంట్రాక్టు టీచింగ్ స్టాఫ్ సీఆర్టీలు-7, పీజీ సీఆర్టీలు-8, పీఈటీలు-2 పోస్టులకు 2023 మెరిట్ లిస్ట్ ఆధారంగా భర్తీ చేశారు. శుక్రవారం అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ కాపీలను డీఈవో సుశీందర్‌రావు అందజేశారు.

పశుగణనకు శ్రీకారం

ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్




పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ గౌతమ్, తదితరులు

మేడ్చల్ ప్రతినిధి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి) : కేంద్ర, ప్రభుత్వ పాడి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అధికారుల శ్రీకారం చుట్టారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ గౌతమ్ ప్రారంభించారు. నాలుగు నెలల పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, కుక్కలు, కోళ్ల తదితర 16 రకాల జంతువుల లెక్కలను పక్కాగా సేకరించనున్నారు. ఇందుకు రైతులంతా సహకరించాలని సూచించారు. పశుసంవర్ధకశాఖ అధికారులతో పాటు గోపాల మిత్రలు, ఇతర ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని కూడా ఈగణనలో వినియోగించనున్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి టి.సుధాకర్, సహాయ సంచాలకులు ప్రభు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉంటే జిల్లాలో గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్ష జరుగుతున్న కేంద్రాలను కలెక్టర్ గౌతమ్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పాడిరైతులు సహకరించాలి

జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్



పశువులకాపారులతో మాట్లాడుతున్న జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌కుమార్

చేవెళ్ల, అక్టోబరు 25: గ్రామాల్లో పశుగణన చేపట్టేందుకు వచ్చే పశువైద్యులకు సహరించాలని జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ రైతులను కోరారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో పశుగణన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగణన నాలుగు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ప్రతీ 5 సంవత్సరాలకు ఒకసారి దేశం మొత్తం పశుగణన చేస్తారన్నారు. దీంతో దేశంలో ఎన్ని ఆవులు, గేదెలు, ఎద్దులు, గొర్రెలు, మేకలు, పందులు, నాటుకోళ్ల ఇతర పెంపుడు జంతువులు ఉన్నాయో లెక్క తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో పశువైద్యులు తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

కొత్త ఏడాదిలోనే..

(5వ పేజీ తరువాయి)

తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలు ముగిసిన తరువాత జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు కూడా నిర్వహించాలని సర్కార్ భావిస్తోంది. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఆలస్యమైతే దీనికి అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు కూడా ఆలస్యమవుతాయి.

తగ్గిన పంచాయతీల సంఖ్య

ఇదిలా ఉంటే ప్రభుత్వం జీహెచ్‌ఎంసీని మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఔటర్ రింగురోడ్డుకు ఇరువైపులా ఉన్న గ్రామాలను తొలుత సమీపంలోని పురపాలికల్లో కలిపి తరువాత వాటిని జీహెచ్‌ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల ఔటర్ రింగురోడ్డుకు ఇరువైపులా ఆనుకుని ఉన్న మొత్తం నగర శివార్లలోని 51 గ్రామాలను విలీనం చేయగా ఇందులో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 39 గ్రామాలు ఉన్నాయి. ఇందులో మేడ్చల్ జిల్లా పరిధిలో 28 గ్రామాలు ఉండగా రంగారెడ్డి జిల్లా పరిధిలో 21 గ్రామాలను విలీనం చేశారు. శివారుల్లోని గ్రామాలను సమీపంలోని పురపాలికల్లో విలీనం చేయడంతో మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో పంచాయతీల సంఖ్య తగ్గింది.

మేడ్చల్ జిల్లా పరిషత్ ఉంటుందా?

ఔటర్‌కు ఆనుకుని ఉన్న శివార్లలోని గ్రామాలను సమీప పురపాలికల్లో విలీనం చేయడంతో మేడ్చల్ జిల్లా పరిషత్ ఉనికి ప్రశ్నార్థకమైంది. పురపాలికల్లో విలీనం అనంతరం మేడ్చల్‌లో కేవలం 3 మండలాల్లో 34 గ్రామ పంచాయతీలే మిగిలాయి. కేవలం 64వేల మంది గ్రామీణ ఓటర్లు ఉన్నారు. దీంతో జిల్లా పరిషత్ విషయంలో ప్రభుత్వం ఏం చేస్తుందనే దానిపై సందిగ్ధం నెలకొంది. ఇపుడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు జరిగితే కేవలం ముగ్గురు జెడ్పీటీసీలతో జిల్లా పరిషత్ ఏర్పాటు కావాల్సి ఉంటుంది. ఈ పదవికి ముగ్గురూ పోటీ పడితే పరిస్థితి ఏమిటో తెలియడం లేదు. అనాధికారిక సమాచారం మేరకు నియోజకవర్గాల పునర్విభజన వరకు జిల్లాల్లో మార్పులు చేయకూడదని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. దీంతో జిల్లా పరిషత్ ఎన్నికలు ముగిసిన తరువాత ప్రత్యేక పాలన తీసుకువస్తారనే ప్రచారం సాగుతోంది.

జిల్లాల వారీగా ఓటర్లు, పంచాయతీల వివరాలు

	రంగారెడ్డి	మేడ్చల్	వికారాబాద్
మండలాలు	21	3	18
పంచాయతీలు	549	34	585
వార్డులు	4,896	320	4,982
పురుష ఓటర్లు	3,99,404	32,402	3,32,038
మహిళా ఓటర్లు	3,95,216	31,992	3,39,885
ఇతరులు	33	03	17
మొత్తం	7,94,653	64,397	6,72,940

మూడు విడతలుగా ఎన్నికలు

పంచాయతీ ఎన్నికలను మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ఇంతకు ముందు ప్రకటించింది. అధికారులు సైతం ఇందుకు పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యారు. ఎన్నికల సిబ్బందితో కూడా క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. అంతకు మించి ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తారు. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీల్లో కూడా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 200 మంది వరకు ఓటర్లు ఉన్న చోట ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారి ఉంటారు. అలాగే 201 నుంచి 400 వరకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు, 401 నుంచి 650 ఉన్న చోట ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారుల చొప్పున నియమిస్తున్నారు.

రాళ్లు, రప్పల్లో.. మొక్కలెలా పెరుగుతాయి?

షాద్‌నగర్ అర్బన్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులకు ఆహ్లాదాన్ని కల్గించేలా, రాత్రిపూట ఎదురుగా వచ్చే వాహనాల లైటింగ్ ఎఫెక్ట్ డ్రైవర్ల కళ్లకు తగలకుండా ఉండేందుకు డివైడర్లలో మొక్కలు పెంచుతారు. కాగా మొక్కలు పెంచే డివైడర్‌లో ఎర్రమట్టికి బదులు రాళ్లు రప్పలు, వ్యర్థాలతో నింపేస్తున్నారు. ఇదంతా చూస్తున్న అధికారులు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. కొత్తూరు హైవే నుంచి షాద్‌నగర్ వై జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులను గతంలో చేశారు. ఈ పనులకు రూ.45 కోట్లు వెచ్చించారు. చౌరస్తా నుంచి వై జంక్షన్ వరకు విస్తరించిన రోడ్డులో మొక్కలు నాటేందుకు 2.5ఫీట్ల ఎత్తుతో డివైడర్‌ను నిర్మించారు. డివైడర్‌లో మొక్కలు నాటేందుకు కాంట్రాక్టర్ ఎర్రమట్టి పోయాల్సి ఉండగా రోడ్డు విస్తరణ పనుల్లో వ్యర్థాలతో నింపేస్తున్నారు. డివైడర్‌లో కంకర, బీటీ రోడ్డు వ్యర్థాలు, మురుగునీటి కాలువల వ్యర్థాలను సైతం వేస్తున్నారు. మరి వీటిలో మొక్కలు నాటితే ఎలా ఎదుగుతాయన్న ఆలోచనే లేకుండా నింపేస్తున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ, మున్సిపాలిటీ, అటవీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. డివైడర్‌లో మొక్కలు నాటేందుకు ఎర్రమట్టిని పోయించాల్సిన బాధ్యత అధికారులదని ప్రజలంటున్నారు.


రోడ్డు డివైడర్‌లో పోసిన రాళ్లు రప్పలు, వ్యర్థాలు

● డివైడర్‌లో రోడ్డు వ్యర్థాలు నింపుతున్న వైనం

వ్యర్థాలను తీసి ఎర్రమట్టి పోయాలి

రోడ్డు డివైడర్‌లో పోసిన రోడ్డు వ్యర్థాలను తొలగించాలి. మొక్కలు పెంచేందుకే డివైడర్లు ఏర్పాటు చేస్తారు. దానిలో నింపాల్సింది ఎర్రమట్టి. అలా అయితేనే మొక్కలు పెరుగుతాయి. ఈ విషయమై ఆర్అండ్‌బీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. దీనిపై కాంట్రాక్టర్‌కు సూచించాలి. వ్యర్థాలను తొలగించి, ఎర్రమట్టిని పోయకపోతే చైర్మన్‌గా జోక్యం చేసుకుంటా.

- కె.నరేందర్, మున్సిపల్ చైర్మన్

ఎర్రమట్టి పోయిస్తాం

రోడ్డు డివైడర్‌లో పోసిన రోడ్డు వ్యర్థాలను తొలగించి, ఎర్రమట్టి పోయిస్తాం. డివైడర్‌లో ఫీటున్నర ఎత్తు మాత్రమే ఎర్రమట్టి పోయాలని కాంట్రాక్టర్‌కు చెప్పాం. మిగిలిన ఎత్తుమేర సోషల్ ఫారెస్టు అలం, పశువుల ఎరువు, ఎర్రమట్టి కలిసి పోసి మొక్కలు నాటుతారు.

- రాజశేఖర్, ఆర్అండ్‌బీ ఏఈ

సన్న, దొడ్డు రకాల ధాన్యం కొంటాం

● డివిజనల్ వ్యవసాయ శాఖ ఏడీ సుజాత

యాచారం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): వానకాలంలో రైతులు పండించిన దొడ్డు రకం, సన్నరకం వడ్లను కొంటామని, ధాన్యం కొనుగోళ్లపై రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సుజాత అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయాధికారి రవినాథ్‌తో కలిసి యాచారంలోని రైతుభవన్‌ను పరిశీలించారు. ఇది ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు అనువుగా ఉందని అధికారులు నిర్ధారించారు. వర్షం కురిసినా వడ్లు తడవకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సన్న/దొడ్డు రకాల ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేస్తామని తెలిపారు. యాచారం, చింతపట్ల, మంతన్‌గౌరెల్లి, నందివనపర్తి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. వడ్లు అమ్మిన వారం రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బు జమచేయాలని ప్రభుత్వం మిల్లర్లకు సూచించినట్లు చెప్పారు.


కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు భవనాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ

సీఎంను కలిసిన మొయినాబాద్ తహసీల్దార్



మొయినాబాద్ రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని తెలంగాణ తహసీల్దార్ల సంఘం(ట్రెసా) ప్రధాన కార్యదర్శి, మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ ఆఫీసులో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సీఎం సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న గౌతమ్‌కుమార్ సీఎంను కలిశారు. రెవెన్యూ సిబ్బంది సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్లామని, ఆఫీసుల మరమ్మతులకు నిధులివ్వాలని కోరామన్నారు.

కేసీఆర్‌ను కలిసిన చిలుకూరు యువకులు



మొయినాబాద్ రూరల్, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చిలుకూరుకు చెందిన పలువురు యువకులు శుక్రవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో కలిశారు. స్థానిక నాయకుడు రాకేష్‌రెడ్డితో కలిసి కేసీఆర్ వద్దకు వెళ్లారు. యువత ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో మార్పులకు రాజకీయాల్లోకి రావాలని కేసీఆర్ సూచించారని యువకులు పేర్కొన్నారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో భైకని ప్రశాంత్, రమేష్ తదితరులు ఉన్నారు.

'సర్కారిచ్చిన హామీ మేరకు పింఛన్ పెంచివ్వాలి'

ఇబ్రహీంపట్నం, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆసరా పింఛన్లకు ఇస్తున్న మొత్తాన్ని వెంటనే పెంచి ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాల్ల జంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో పెన్షన్‌దారులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. ప్రతీ నెల ఒకటో తేదీ నుంచి ఐదో తేదీలోపు పెన్షన్లు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

'మాదిగల ధర్మయుద్ధ మహాసభకు తరలిరండి'

షాద్‌నగర్ అర్బన్/చౌదరిగూడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న తుక్కుగూడలో నిర్వహించే మాదిగల ధర్మయుద్ధ మహాసభకు మాదిగలంతా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం షాద్‌నగర్‌లో నిర్వహించిన ఫరూఖ్‌నగర్ మండల ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఆమోదానికి సుప్రీం కోర్టు బెంచ్ తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయడం లేదని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా చేపట్టే ధర్మయుద్ధ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లెపల్లి బాల్‌రాజ్, నాగభూషణ్, అంజనేయులు, శ్రీనివాస్, ప్రవీణ్ మాదిగలు పాల్గొన్నారు. తుక్కుగూడలో జరిగే ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమార్పీఎస్ కొందుర్గు మండల నాయకుడు ఆనంద్ తెలిపారు. సుదర్శన్, కుమార్, రాకేష్, రమేష్ పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు

మొయినాబాద్ రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు వస్తుందని చేవెళ్ల అసోసియేట్ డివిజన్ ఇంజనీర్(ఏడీఈ) రాజేష్‌బాబు అన్నారు. కొంతకాలంగా చిలుకూరు సెక్టర్ ట్రాన్స్‌కో ఏఈగా విధులు నిర్వహించిన రాజేష్‌బాబు చేవెళ్ల అసోసియేట్ డివిజన్ ఇంజనీర్(ఏడీఈ)గా ప్రమోషన్ పొందారు. కొత్త ఏఈగా శివరామకృష్ణ వచ్చారు. శుక్రవారం వీరిద్దరినీ హిమాయత్‌నగర్ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శేఖర్ సన్మానించారు. రాజేష్‌బాబు మాట్లాడుతూ విధులు నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులను ప్రజలు గౌరవిస్తారన్నారు. ఉద్యోగుల ప్రమోషన్లు, బదిలీలు సహజమేనన్నారు. కార్యక్రమంలో ఏఈ హాము నాయక్, యువజన సంఘం నాయకులు సందీప్‌కుమార్, నవీన్, ప్రవీణ్, నాగరాజు, షాబాద్ పౌల్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో అధికారుల సూచనలు పాటించాలి

చౌదరిగూడ, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని ఏవో రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాలిగూడ, ధర్మతండాలో వేరుశనగ పంటను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రతీ ఎకరం వేరుశనగలో 200కిలోల జిప్సం చల్లుకోవాలన్నారు. ఇతర పంటల సాగుపై సూచనలు చేశారు.

బీజేపీ మహాధర్నాలో చేవెళ్ల నాయకులు

చేవెళ్ల, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): మూసీ పునరుద్ధరణ పేరిట ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద శుక్రవారం బీజేపీ మహాధర్నా నిర్వహించింది. మహాధర్నాకు చేవెళ్ల మండలం నుంచి నాయకులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి, అనంతరెడ్డి, జయసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, త్రినేత్ర, శ్రీతం, ఆనంద్, సందీప్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన నాయకులు


యాదయ్యకు స్వాగతం పలుకుతున్న మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్ ←

షాబాద్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల ఏఎంసీ చైర్మన్ పెంటయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం తదితరులు పూల బొకేలిచ్చి, శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టుకు వెళ్లిన వారిలో షాబాద్, చేవెళ్ల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్, వీరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, నాయకులు సుభాష్‌రెడ్డి, స్వామి, మహేందర్, రవీందర్ నాయక్, కిషోర్‌నాయక్, ప్రభాకర్‌రెడ్డి, రాఘవేందర్, అమ్మద్‌జానీ, సత్యం, వరప్రసాద్, ప్రశాంత్, జలీల్, రాములు, రాజశేఖర్‌రెడ్డి, శేఖర్ ఉన్నారు.

ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు

శంషాబాద్ రూరల్/శంషాబాద్, అక్టోబరు25(ఆంధ్రజ్యోతి): శంషాబాద్‌లో సర్వే నంబరు 626/1లోని ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారు.దీంతో రెవెన్యూ అధికారులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆర్ఐ కృష్ణ, సిబ్బంది శుక్రవారం 'ప్రభుత్వ భూమి' అని బోర్డు పాతారు. కబ్జాచేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రవీందర్ దత్ హెచ్చరించారు.

షాద్‌నగర్ ఆణిముత్యం వీర్లపల్లి శంకర్

● ఎమ్మెల్యేకు మంత్రి శ్రీధర్‌బాబు కితాబు


మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే శంకర్, ఇతర నాయకులు

షాద్‌నగర్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ నియోజకవర్గ ఆణిముత్యం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కితాబు ఇచ్చారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పర్యటనకు వెళ్తున్న మంత్రికి షాద్‌నగర్ బైపాస్ వద్ద ఎమ్మెల్యే స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. సీఎం వద్ద కూర్చొని నిధులు మంజూరు చేయించుకోవడం, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను కూడా షాద్‌నగర్ నియోజకవర్గానికి తేవడం అభినందనీయమన్నారు. శంకర్ ఎమ్మెల్యేగానే కాక ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్‌గా పారిశ్రామికరంగ అభివృద్ధికి కృషిచేస్తున్నారని కొనియాడారు.కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీటీడీలో సిఫారసు లేఖలను ఆమోదించండి : ఎమ్మెల్యే

షాద్‌నగర్: తిరుమల, తిరుపతి వేంకటేశ్వరాలయంలో దర్శనాలకు ఎమ్మెల్యేల సిఫారసు లేఖలను ఆమోదించాలని ఎమ్మెల్యే శంకర్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దీనికి సంబంధించి టీటీడీ బోర్డు తెలంగాణ ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. దైవ దర్శనాలపై ప్రాంతాల వారీగా విడదీయకుండా టీటీడీ బోర్డు అందరినీ సమానంగా చూడాలన్నారు. యాదగిరిగుట్ట, భద్రాచలం వంటి ఆలయాల్లో ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను ఆమోదిస్తున్నామని, అలాగే టీటీడీ కూడా ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను పెద్ద మనస్సుతో ఆమోదించాలని ఈ సందర్భంగా వీర్లపల్లి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి


విద్యార్థులకు స్టేషనరీ వస్తువులను అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

షాబాద్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతొక్కరూ కృషిచేయాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. అప్పారెడ్డిగూడ పాఠశాల విద్యార్థులకు గ్రామ యువకుడు సందీప్‌గౌడ్ నోట్‌బుక్స్, పెన్సిళ్లు, గ్రీన్ బోర్డ్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగా బోధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని, విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజునాయక్, టీచర్లు పాల్గొన్నారు.

ప్రతిభ వెలికితీతకు సైన్స్ టాలెంట్ టెస్టులు

తలకొండపల్లి, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని ఎంఈవో చంప్లనాయక్ అన్నారు. విద్యార్థులు ప్రాథమికదశ నుంచే శాస్త్ర, సాంకేతిక, పరిశోధనరంగాలపై దృష్టిసారించాలని కోరారు. తలకొండపల్లిలోని ఎంఆర్‌సీలో శుక్రవారం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్-2024 వాల్‌పోస్టర్లను నిర్వాహకుడు బి.రాములయ్య, హెచ్ఎం రూప్సీలక్ష్మిలతో కలిసి ఎంఈవో ఆవిష్కరించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబరు 7న పాఠశాల, 21మండల, 28న జిల్లా స్థాయిలో సైన్స్ టాలెంట్ టెస్టులు నిర్వహిస్తామని రాములయ్య తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు విష్ణుమూర్తి, హెచ్ఎం అంజయ్య, టీచర్లు శ్రీనివాస్, జాంబుడు, యూటీఎఫ్ నాయకులు ఐలయ్య, ఎంఐఎస్ మల్లేశ్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'అక్రమ డిప్యుటేషన్‌ను రద్దు చేయాలి'

ఆమనగల్లు , అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు జడ్పీ బాలుర పాఠశాల పీఈటీ జ్యోతి డిప్యుటేషన్‌ను రద్దుచేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఆమనగల్లు ఎంఈవో పాండుకు వినతిపత్రం అందజేశారు. జ్యోతిని ఆమనగల్లు నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తాటిఅనారం పాఠశాలకు పంపడంతో ఇక్కడి విద్యార్థులు క్రీడల్లో రాణించలేకపోతున్నారని పేర్కొన్నారు. పీఈటీ జ్యోతి డిప్యుటేషన్‌ను రద్దు చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని విజయ్‌రాథోడ్ హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో శ్రీనునాయక్, రాజుకుమార్, కిషన్, బద్రు ఉన్నారు.

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి


దేవునిపల్లిలో పార్టీ సభ్యత్వాలు చేయిస్తున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్ రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సన్నద్ధం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు శ్రీనివా స్ ఆధ్వర్యంలో శుక్రవారం లింగారెడ్డిగూడ, నాగులపల్లి, రాసుమల్లగూడ, ఎలికట్ట, రంగంపల్లి, మొగిలిగిద్ద, ఎల్లంపల్లి, రాయికల్, అన్నారం, కందివనం, దేవునిపల్లి, భీమారం, కాశిరెడ్డిగూడ, చింతగూడ, నేరెళ్లచెర్వు, బూర్గుల గ్రామాల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో సుధాకర్, నరేందర్‌రెడ్డి, భీమయ్య, సురేష్, లింగం, అనీల్, రమేష్‌గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

'రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి'

షాబాద్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని షాబాద్ ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మాట్లాడుతూ.. షాబాద్‌లోని ఎం.ఎస్ గార్డెన్‌లో ఉదయం 9గంటల నుంచి రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

విద్యారంగం బలోపేతానికి యూటీఎఫ్ కృషి



మండల సభలో మాట్లాడుతున్న గోపాల్‌నాయక్

కడ్తాల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి యూటీఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తోందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ అన్నారు. కడ్తాల ఎమ్మార్సీలో శుక్రవారం ఫెడరేషన్ మండల అధ్యక్షుడు జంగయ్య అధ్యక్షతన జరిగిన మహాసభకు గోపాల్ నాయక్ ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని, ప్రభుత్వం వసతులు కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని, పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జంగయ్య, శంకర్, మల్లయ్య, కౌసల్య, సత్యనారాయణ, విజయ్ కుమార్, రఘుపతి, బీరప్ప, భాగ్యలక్ష్మి, పర్వతాలు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నూతన కమిటీ

ఆమనగల్లు: టీఎస్ యూటీఎఫ్ కడ్తాల మండల కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నాయకులు సమావేశమై 2024-25 సంవత్సరానికి అధ్యక్షుడిగా సి.జంగయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, ఉపాధ్యక్షులు ఎ.మల్లయ్య, కౌసల్య, కోశాధికారి కె.సత్యనారాయణ, కార్యదర్శులు బీరప్ప, సరోజిని, భాగ్యలక్ష్మి, రవీందర్‌రెడ్డి, భీముడు, కృష్ణ ఎన్నికయ్యారు. అలాగే సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా కౌసల్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా కృష్ణ, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ విజయ్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ రహీమ్, ఓట్ కన్వీనర్‌గా రఘుపతి, కాంప్లెక్స్ కమిటీ కన్వీనర్లు మూర్తి(కడ్తాల్), రవి(రావిచెడ్),రాజు(ఎక్వాయిపల్లి), వీరినుంచే పలువురిని జిల్లా ప్రతినిధులుగా ఎంపిక చేశామని గోపాల్‌నాయక్, జిల్లా ఆడిట్‌మెంబర్ రాములయ్య తెలిపారు. నూతన కార్యవర్గాన్ని సత్కరించారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


జంగయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు మున్సిపాలిటీ జంగారెడ్డిపల్లికి చెందిన జంతుక జంగయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. శుక్రవారం జంగయ్య మృతదేహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.5వేల సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, కేఎస్ఆర్ సేవా దళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్‌బాబు, సురేందర్‌రెడ్డి, రవీందర్, వెంకట్‌రెడ్డి, రమేశ్, ఫిరోజ్, కొండల్, ఖాదర్, ప్రసాద్, శ్రీను ఉన్నారు. అలాగే బాధిత కుటుంబాన్ని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, కౌన్సిలర్ కృష్ణ, న్యాయవాది అంజనేయులు, తదితరులు పరామర్శించారు.

'ఏఐటీయూసీ ఆవిర్భావ సభకు కార్మికుల తరలిరావాలి'

కేశంపేట, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఈ నెల 31 నిర్వహించే ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు టంగుటూరి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కేశంపేటలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ సభను కేశంపేటలో నిర్వహిస్తామన్నారు. గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా, మధ్యాహ్న భోజన, భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం యూనియన్ కృషిచేస్తోందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు రవి, జంగయ్య, మల్లయ్య, పద్మ, రోశయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ తనిఖీ

కడ్తాల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): కడ్తాల్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి తనిఖీచేశారు. రికార్డులను, స్టేషన్ పరిసరాలను, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలపై సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్ లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను సత్వరంగా పరిష్కరించాలని ఏసీపీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ నిర్వాహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి


బోర్‌ను పరిశీలిస్తున్న డీపీఓ సురేష్‌మోహన్

షాబాద్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వహణకు శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ అన్నారు. శుక్రవారం హైతాబాద్‌ను సందర్శించారు. మురుగుకాల్వలు, తాగునీటి ట్యాంకులు, బోరుమోటార్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మురుగు కాల్వలు, తాగునీటి ట్యాంక్‌ల వద్ద మురుగు ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణకు డ్రెయిన్ల వద్ద, వీధుల్లో మందు పిచికారి చేయించాలన్నారు. మొక్కలను నీరుపోసి సంరక్షించాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో అపర్ణ, ఎంపీవో శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకులవి కుట్ర రాజకీయాలు


మాట్లాడుతున్న యాట నర్సింహ

తలకొండపల్లి, అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులకు ప్రజల సమస్యలు గుర్తుకురాలేదని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ అన్నారు. అధికారం కోల్పోయాక నాయకుల ఉనికి కోసం అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తలకొండపల్లిలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు కుట్ర రాజకీయాలతో ప్రగతిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తలకొండపల్లి-కడ్తాల రోడ్డుకు గత ప్రభుత్వంలో అటవీశాఖ అనుమతులు తేక కిలోమీటర్ మేర బీటీ వేయలేదన్నారు. మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలుచేయడం తగదన్నారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి చొరవతో అటవీ శాఖ అనుమతులు రాగానే రోడ్డు వేస్తాని, అప్పటి వరకు రోడ్డు, కల్వర్టు వద్ద రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారన్నారు. తలకొండపల్లి-కొట్రగేటు డబుల్ రోడ్డుకు రూ.35 కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు.

దాతల సహకారం అభినందనీయం

చేవెళ్ల, అక్టోబరు 25 : దాతల సహకారం అభినందనీయమని చేవెళ్ల ఎంఈవో పురందాస్ తెలిపారు. శుక్రవారం ఎన్కెపల్లిలో పాఠశాల విద్యార్థులకు పాఠశాలకు చెందిన కమల విద్యార్థులకు దీపావళి పండుగ సందర్భంగా నూతన దుస్తులు అందజేశారు. ఎంఈవో మాట్లాడుతూ... పేద విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయమన్నారు. హెచ్ఎం మునీర్ పాషా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ అనిత, టీచర్లు వెంకటయ్య, అశ్విని, కమల తదితరులు ఉన్నారు.

కంది సాగు ఆశాజనకం

(5వ పేజీ తరువాయి)

5369 ఎకరాల్లో కంది సాగైనట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. పత్తి, కూరగాయల సాగులో అంతర పంటగా కంది వేశారు. అధిక వర్షాలతో మొక్కజొన్న, పత్తి, కూరగాయల దిగుబడి తగ్గడంతో రైతులు కంది పంటపైనే ఆశలు పెట్టుకున్నారు.

పెరిగిన మద్దతు ధర

ప్రభుత్వం కందికి మద్దతు ధర పెంచింది. గత ఏడాది ధర క్వింటా రూ.6,300 ఉండగా, ఈ సారి రూ.7,550గా ప్రకటించింది. పత్తి కంటే కందికే ఎక్కువ ధర ఉంది. అయితే ప్రభుత్వం ఆలస్యం చేయకుండా కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

పంటకు పచ్చ పురుగు బెడద

కంది పంట మొగ్గ, పూత దశలో ఉండడంతో పచ్చపురుగు ఉధృతి ఎక్కువ ఉంది. ఆకులపై గూళ్లు కట్టుకొని పిందె, పూత తినేస్తోంది. దీనికి తోడు చలి తీవ్రత పెరిగే కొద్దీ చీడపీడల బెడద పెరిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సస్యరక్షణకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు వ్యవసాయ అధికారుల జాడ కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

సలహాలు, సూచనలు ఇవ్వాలి



ఈ ఏడాది కంది పంట బాగుంది. దిగుబడులు కూడా పెరిగే అవకాశం కనిపిస్తుంది. పంటలో పురుగు ఉధృతి కనిపిస్తోంది. పంటను కాపాడుకునేందుకు వ్యవసాయ అధికారులు గ్రామాల్లో రైతులకు సలహాలు సూచనలు ఇస్తే దిగుబడి పెరిగే అవకాశం ఉంది.

- పడమటి వెంకటేశ్, రైతు, చేవెళ్ల మండలం

సంక్షిప్తంగా

యాదయ్యకు సన్మానం

చేవెళ్ల: చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ కురువ యాదయ్యను మండల కురుమ స ంఘం నాయకులు శుక్రవారం చేవెళ్లలో స న్మానించారు. కురువ సంఘం నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పూలు, శాలువాల తో సత్కరించారు. రైతులకు సేవలు అంది ంచాలని సంఘం సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు సదానందం, మండల అధ్యక్షుడు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు నర్సింలు, దండు సత్యం, ఎర్ర మల్లేష్, ప్రధాన కార్యదర్శి కుమార్, ప్రవీన్, కోశాధికారి పడమటి వెంకటేశ్, సలహాదారుడు ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ఆమనగల్లు: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా నిలుస్తుందని కేఎస్ఆర్ యువసేన జిల్లా నాయకుడు, కాంగ్రెస్ నేత విజయ్‌రాథోడ్ అన్నారు. మేడిగడ్డ తండాకు చెం దిన ఇస్లావత్ అనూషకు రూ.39వేలు, వెంకటయ్యకు రూ.36వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను అందజేశారు. ప్రభుత్వ పథకాలను పేద లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జగన్, రాజ్‌కుమార్, కిషన్,ప్రశాంత్, రఘు, లక్ష్మణ్, బద్రు, కళ్యాణ్, కౌశిక్, పంతూ పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

చౌదరిగూడ: ఉద్యోగ విధి నిర్వహణలో బదిలీలు సహజమని ఎంఈవో గాయిత్రీదేవి అన్నారు. చెర్కుపల్లి పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌కు, పాఠశాలహెచ్ఎం శివారెడ్డి అధ్యక్షతన, గ్రామస్థులు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ ఆరు సంవత్సరాల కాలంగా ఉపాధ్యాయుడు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం గోపీనాథ్, ప్రేమ్‌సాగర్, మాజీ సర్పంచ్ కృష్ణవేణి, యాదయ్య, లావణ్య, జనార్ధన్,జీవన్‌కుమార్, రామస్వామి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండ

కేశంపేట: మృతుడి కుటంబానికి కాంగ్రెస్ నాయకుడు కరుణాకర్‌రెడ్డి అండగా నిలిచారు. నగదు, నిత్యావసరసరుకులు అందించారు. తొమ్మిదిరేకులలో జంగయ్య చెక్‌డ్యాంలో పడి చనిపోయాడు. విషయం తెలుసుకున్న కరుణాకర్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.4వేలు, నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు.

క్రైం కార్నర్

తాళం వేసిన ఇంట్లో చోరీ

ఆదిభట్ల, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): శుభకార్యానికి వెళ్లి తిరిగొచ్చే సరికి దొంగలు ఇంట్లో చొరబడి 2తులాల బంగారు ఆభరణాలు, రూ.50వేల నగదు ఎత్తుకెళ్లిన ఘటన కుర్మల్‌గూడలో జరిగింది. ఆదిభట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్సై పి.రాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాపూర్ మండలం కుర్మల్‌గూడ, తిరుమల్‌నగర్ కాలనీకి చెందిన పోల్ కృష్ణ జిల్లెలగూడలో టీ స్టాల్ నిర్వహిస్తున్నాడు. అక్కడే ఉండే సోదరుడి ఇంట్లో శుభకార్యానికి ఈ నెల 16న వెళ్లారు. కృష్ణ కుటుంబంతో కొన్ని రోజులు అక్కడే ఉన్నారు. శుక్రవారం మధ్యాహ్నం కృష్ణ అత్తమామలు కుర్మల్‌గూడలోని ఇంటికొచ్చి చూసి చోరీ జరినట్టు గుర్తించారు. బంగారు ఆభరణాలు, నగదు ఎత్తుకపోయినట్టు గుర్తించారు. వారి ఫిర్యాదుతో పోలీసులొచ్చి పరిశీలించారు.

పలుచోట్ల పోలీసుల తనిఖీలు

షాద్‌నగర్ రూరల్, అక్టోబరు 25(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్, రైతు కాలనీ, శ్రీనివాస కాలనీల్లో శుక్రవారం రాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. బెల్ట్ షాపులు, పాత ఇనుప సామానుల దుకాణాలు, వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ సారథ్యంలో ఐదుగురు సీఐలు, 80 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. అనుమానితులను విచారించారు.